TC. 37

013/DD/19

| Register Number | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|

# DEPARTMENTAL EXAMINATIONS

## TRANSLATION TEST — SECOND PAPER — TRANSLATION OF NEWS PAPER REPORT IN TELUGU TO ENGLISH

(Without Books)

Maximum Time : 2.30 hours Maximum Marks : 100

**Answer any FOUR questions.** **(4 × 25 = 100)**

**Translate into English.**

1. వాయు కాలుష్యం పట్టణాలు, నగరాల్లోనే ఎక్కువ. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు, విద్య – వైద్య సదుపాయాలు కొరవడటం వంటి కారణాలతో పట్టణాలకు, నగరాలకు వలసలు పెరిగాయి. గత ఒకటి, రెండు దశాబ్దాలుగా మన పట్టణ జనాభా అపరిమితంగా పెరుగుతోంది. తాజా అధ్యయనం ప్రకారం వాయు కాలుష్యం వల్ల దేశంలో 66 కోట్ల మంది ఆయుష్షు సగటున 3.2 సంవత్సరాలు తగ్గుతోంది. అందులో అత్యధికులు నగర పట్టణ ప్రాంతాల్లో ఉండేవారే. వాయు కాలుష్యం వల్ల ఆయుర్దాయం తగ్గడమే కాదు, పనిలో సామర్థ్యం, ఉత్పాదకత తగ్గిపోతున్నాయి. అనారోగ్యం వైద్య ఖర్చులు పెరుగుతున్నాయి. విశ్వ ప్రమాణాల ప్రకారం ఢిల్లీ మహానగరమే అత్యంత కాలుష్య నగరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.

2. ఓ వయసు వచ్చాక ముఖ్యంగా అరవై అయిదేళ్ళు దాటాక ఇంటి పనులు తగ్గించేస్తుంటారు కొందరు మహిళలు. కానీ చురుగ్గా ఉంటూ ఇంటి పనులూ ఎన్నో కొన్ని చేయడం వల్ల శరీరానికి శక్తి అందడమే కాక ఆయుష్షు కూడా పెరుగుతుందని చెబుతుంది ఓ అధ్యయనం రోజువారీ చేసే ఇంటి పనులు అరగంట చేసే వ్యాయామాలతో సమానం అని వివరిస్తోంది. అమెరికన్ జీరియాట్రిక్స్ సొసైటీ అధ్యయనం ప్రకారం ఏదో విధంగా చేసే అరగంట వ్యాయామం జీవితకాలాన్ని పన్నెండు శాతం పెంచితే అదనంగా చేసే ఇంటిపనులూ ఆరోగ్యానికి మరెంతో మేలు చేస్తాయట. ప్రతి కదలికకూ ఓ లెక్క ఉంటుందని చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ క్యాలిఫోర్నియాకు చెందిన ప్రొఫెసర్ ఆండ్రియా రోజువారీ మనం చేసే పనులు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తామనీ, ముఖ్యంగా చిన్న చిన్న అవసరాల కోసం ఆటోలు ఎక్కడం ఇతరుల సాయం తీసుకోవడం కన్నా నడవడం. ఆరేసిన దుస్తులు మడతపెట్టడం. ఇల్లు సర్దడం వంటివి చేయడం వల్ల ఎంతో కొంత మేలు జరుగుతుందని చెబుతున్నారు.

[Turn over

3. ఇండియన్ ఓషన్ రిమ్ అసోసియేషన్ 2017 సమావేశం మార్చి 5–7 వరకూ ఇండోనేషియా రాజధాని జకార్తాలో జరిగింది. ఈ భేటికి భారత ఉపరాష్ట్రపతితో పాటు హిందూ మహాసముద్ర తీర ప్రాంత దేశాలకు చెందిన పలువురు దేశాధినేతలు హాజరయ్యారు. ఉగ్రవాదంపై పోరుకు ఐక్య కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. అలాగే సముద్ర ప్రాంత రక్షణ, భద్రత, వ్యాపారం, పెట్టుబడులు, విపత్తు నిర్వహణ, టూరిజం, సంస్కృతి తదితర అంశాలపై పరస్పరం సహకరించుకోవాలని తీర్మానించారు. ఐ.ఓ.ఆర్.ఏలో భారత, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, ఇరాన్, కెన్యా, మలేసియా, సింగపూర్, శ్రీలంక, థాయ్‌లాండ్ తదితర 21 దేశాలకు సభ్యత్వం ఉండి. ఐఓఆర్ఏ కేంద్ర కార్యాలయం మారిషస్‌లో ఉంది.

4. మెదడులో దేశానిర్దేశం జరిగే తీరును వెలుగులోకి తెచ్చిన బ్రిటన్ అమెరికన్ జాన్ ఓ కీఫ్, నార్వే జంట ఎడ్వర్డ్ మోసర్, మే బ్రిట్ మోసర్‌లు వైద్య శాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి గెలుచుకున్నారు. ఖాళీ ప్రదేశంలో ఉన్నప్పుడు మన స్థితిని తెలుసుకోవడానికి దోహదపడే పొజిషనింగ్ వ్యవస్థను కనుగొన్నందుకు అవార్డు కమిటీ వీరిని ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. ఇప్పటిదాకా ఐదు జంటలు నోబెల్ గెలుచుకోగా వీరిలో నాలుగు జంటలు సంయుక్తంగా అందుకున్నారు. అలాగే ఫిజిక్స్‌లో జపాన్‌కు చెందిన భౌతికశాస్త్రవేత్తలు ఇసాము, అకసాకి, హిరోషి అమానో, జపాన్‌లో పుట్టి అమెరికాలో స్థిరపడిన సుజి నకమురాలను అకాడమీ ఎంపిక చేసింది.

5. గాలి తరువాత అత్యంత ముఖ్యమైన సహజ వనరు నీరు. ఇది ప్రాణికోటికి ఆధారం. ప్రపంచ జనాభాలో రెండో పెద్ద దేశమైన భారత్‌లో నీటి వనరుల ప్రాధాన్యాన్ని ప్రత్యేకించి ప్రస్తావించాల్సిన అవసరం లేదు. దీనిని దృష్టిలో పెట్టుకొని భారత ప్రభుత్వం నూతన జాతీయ జల విధానం రూపొందించింది. అందులో భాగంగా జాతీయ జలాభివృద్ధి వ్యవస్థి నదుల అనుసంధానాన్ని సిఫారసు చేసింది. ఇది బృహత్తర ప్రణాళిక ఆర్థిక, ఆర్థికేతర వనరుల వినియోగంతోపాటు సాంకేతిక నిర్వహణ కార్యకలాపాలకు ఇదొక పెద్ద సవాలు. దక్షిణాదిన పశ్చిమాన నిరంతరం సంభవించే నీటి ఎద్దడిని శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించడానికి ఉద్దేశించిన యజ్ఞమే నదుల అనుసంధానం. ఈ ప్రక్రియలో 30 పెద్ద నదుల అనుసంధానం జరుగుతుంది.

---